GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 98 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | ఆదివారం 15-12-2024 | పేజీలు : 3

## రేషన్ బియ్యం మాయం కేసు

- అజ్ఞాతంలో పేర్ని నాని కుటుంబం
- అరెస్ట్ నుంచి రక్షణ కల్పించాలంటూ పిటిషన్

**టీ మీడియా,డిసెంబర్ 14, విజయవాడ :**




వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని కుటుంబం అజ్ఞాతంలోకి వెళ్లిపోయింది. సొంత గోదాము నుంచి 185 టన్నుల రేషన్ బియ్యం మాయమైన కేసులో తమ చుట్టూ ఉచ్చు బిగుస్తుండటంతో అరెస్ట్ తప్పదని భావించిన నాని, ఆయన భార్య జయసుధ ఇద్దరూ అజ్ఞాతంలోకి వెళ్లినట్టు తెలిసింది. రేషన్ బియ్యం మాయం కావడంపై కేసు నమోదు కాగానే నాని కుటుంబంతోపాటు గోదాము మేనేజర్ మానస్‌తేజ కూడా కనిపించడం లేదు. అరెస్ట్ నుంచి రక్షణ కల్పించాలని కోరుతూ జయసుధ నిన్న మచిలీపట్నం జిల్లా కోర్టులో ముందస్తు బెయిలు పిటిషన్ దాఖలు చేశారు.మరోవైపు, పార్టీ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు నిన్న కలెక్టరేట్ వద్ద చేపట్టిన నిరసన కార్యక్రమానికి పార్టీ జిల్లా అధ్యక్షుడి హోదాలో నాని నేతృత్వం వహించాల్సి ఉండగా ఆయన కానీ, ఆయన కుమారుడు పేర్ని కిట్టు కానీ కనిపించకపోవడంతో అజ్ఞాతం వార్తలకు మరింత బలం చేకూరింది. కాగా, బియ్యం మాయం వ్యవహారంపై పౌరసరఫరాలశాఖ అధికారులు సమగ్ర విచారణ చేస్తున్నారు.

# విద్యార్థుల మీద పెట్టేది ఖర్చు కాదు

- సీఎం రేవంత్ రెడ్డి
- కామన్ డైట్ మెనూ ప్రారంభం

**టి మీడియా, డిసెంబర్ 14, రంగారెడ్డి :**








జిల్లా చిలుకూరులో స్కూళ్లు, హాస్టల్స్‌లో కామన్ డైట్ ప్రారంభించిన తెలంగాణ సీఎం కీలక వ్యాఖ్యలు చేశారు. గురుకులాల్లో విద్యార్థులకు సరికొత్త డైట్ ప్లాన్ అమలు చేస్తున్నట్లు సీఎం రేవంత్ ప్రకటించారు. ఇప్పటివరకు ప్రైవేట్ స్కూల్స్‌లో చదివితేనే విద్యార్థులు రాణిస్తారనే అపోహ ఉండేదని, సంక్షేమ హాస్టల్స్‌లోని విద్యార్థుల్లో విశ్వాసం పెంచేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు తొలిసారి సర్వేల్‌లో సంక్షేమ పాఠశాలను ప్రారంభించారని సీఎం గుర్తు చేశారు. సర్వేల్‌లో చదివిన అనేక మంది కీలక పదవులు నిర్వహిస్తున్నారు. గత ప్రభుత్వం 8 ఏళ్లుగా డైట్ ఛార్జీలు పెంచలేదన్న సీఎం రేవంత్, డైట్ ఛార్జీలు పెంచి విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నామన్నారు. కాస్మోటిక్ ఛార్జీలు కూడా పెంచి విద్యార్థులకు అండగా ఉన్నామని భరోసా ఇచ్చారు. ఎక్కువ ఫీజులు ఉన్న ప్రైవేట్ స్కూల్స్‌లో ఎక్కువ మంది చదువుతున్నారు. ఇలా ఎందుకు జరుగుతుందో ప్రభుత్వ ఉపాధ్యాయులు ఆలోచించాలి. విద్యార్థుల మీద ప్రభుత్వం పెట్టేది ఖర్చు కాదు.. ఓ పెట్టుబడి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.ఈ నేపథ్యంలోనే సంక్షేమ హాస్టల్స్‌పై ఫోకస్ పెట్టింది తెలంగాణ ప్రభుత్వం. తనిఖీల పేరుతో ఇవాళ హాస్టల్స్ బాటపట్టింది. ముఖ్యమంత్రి, మంత్రులతోపాటు ప్రభుత్వ యంత్రాంగం అంతా హాస్టల్స్, గురుకులాల్లో తనిఖీలు చేపట్టారు. విద్యార్థులతో మాట్లాడి.. వాళ్లతో కలిసి భోజనాలు చేశారు. రంగారెడ్డి జిల్లా చిల్కూర్‌లో సోషల్? వెల్ఫేర్ ?రెసిడెన్షియల్ ?స్కూల్‌ను సీఎం రేవంత్‌రెడ్డి పరిశీలించారు. అక్కడి నుంచే రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ హాస్టళ్లు, గురుకులాల్లో కామన్ డైట్ ప్లాన్ ప్రారంభించారు. అనంతరం, విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు.ఇక నుంచి ప్రతినెల 10న గురుకులాలు,హాస్టల్స్ బకాయిల చెల్లింపు జరుపుతామని ముఖ్యమంత్రి ప్రకటించారు. గ్రీన్‌ఛానల్ ద్వారా నేరుగా అకౌంట్లలో జమ చేస్తామన్నారు. ఇకపై ప్రతినెలా కలెక్టర్లు, ఎమ్మెల్యేలు, మంత్రులు గురుకులాలు, హాస్టల్స్‌ను విధిగా పరిశీలిస్తారని సీఎం స్పష్టం చేశారు. గురుకులాలు, సంక్షేమ హాస్టల్స్‌కు ఉచిత విద్యుత్ అందించాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. అలాగే, విద్యార్థుల్లో స్కిల్స్ కోసం టాటాగ్రూప్‌తో ఒప్పందం కుదుర్చుకున్నామని, ఇందులో భాగంగానే 75 ఐటీఐలను ఏటీసీలుగా అప్‌గ్రేడ్ చేస్తున్నామని సీఎం ప్రకటించారు. ఐటీఐలో చేరితే ఉద్యోగం వస్తుందనే నమ్మకం కల్పిస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.అటు ఉమ్మడి ఖమ్మం జిల్లా బోనకల్‌లో బీసీ గురుకుల పాఠశాలను సందర్శించారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. విద్యార్థులతో మాట్లాడి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్‌లోని గిరిజన వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలలో పిల్లలతో కలిసి భోజనం చేశారు మంత్రి సీతక్క. అనంతరం, మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భోజనాల్లో క్వాలిటీ తగ్గితే సహించేది లేదని.. నిర్లక్ష్యంగా వ్యవహరించే ఉద్యోగులను సర్వీస్ నుంచి తొలగిస్తామని హెచ్చరించారు.



## దేశ ఐక్యత మా ప్రాధాన్యత..

- అందుకే ఆర్టికల్ 370 రద్దు చేశాం
- ప్రధాని మోదీ

**టీ మీడియా ,డిసెంబర్ 14,ఢిల్లీ:**

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పార్లమెంటులో రాజ్యాంగం సాధించిన విజయాలపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా లోక్‌సభలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించారు. దేశంలోని భిన్నత్వంలో ఏకత్వం, ఏకత్వమే రాజ్యాంగ ప్రాతిపదికగా ప్రధాని అభివర్ణించారు. భిన్నత్వం, ఏకత్వం మన అనాదిగా వస్తున్న సంప్రదాయాలు, సంస్కృతిలో భాగమని అన్నారు. మనలో మనం ఐక్యంగా ఉండాలని మన రాజ్యాంగం నేర్పిందని ప్రధాని మోదీ అన్నారు. తన ప్రసంగం ప్రారంభంలో, బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రకటనను చదివి, దేశప్రజలకు ఐక్యతా సందేశాన్ని అందించారు.75 ఏళ్ల రాజ్యాంగం సాధించిన ఈ ఘనత అసాధారణమని ప్రధాని మోదీ అన్నారు. దేశ సమైక్యత నేపథ్యంలో రాజ్యాంగ పరిషత్‌లో భాగమైన ఆ ముగ్గురు మహానుభావుల ప్రకటనను ప్రధాని చదివి వినిపించారు. దీనికి సంబంధించి పురుషోత్తం దాస్ టాండన్, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, డాక్టర్ భీంరావు అంబేద్కర్‌ల ప్రకటనలను ఆయన చదివి వినిపించారు. రాజ్యాంగ పరిషత్‌లో భీమ్‌రావ్ అంబేద్కర్ అన్నారని %-% ప్రజాస్వామ్యం అంటే ఏమిటో భారతదేశానికి తెలియదని కాదు. భారతదేశంలో అనేక రిపబ్లిక్‌లు ఉండే కాలం. రాజ్యాంగ నిర్మాతలకు దేశ సమైక్యత తొలి ప్రాధాన్యత అని, అందుకే మా ప్రభుత్వం ఆర్టికల్ 370ని తొలగించిందని, తద్వారా దేశంలో ఐక్యత కనిపిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. ఆర్టికల్ 370 దేశ సమైక్యతకు గోడగా మారిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. భారతదేశ ఐక్యతను బలోపేతం చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నామని ఆయన అన్నారు. ఆర్టికల్ 370 దేశ సమైక్యతకు గోడలా మారింది. అందుకే రద్దు చేశామని, 'దేశ ఐక్యత మా ప్రాధాన్యత' అని ప్రధాని అన్నారు. ఆర్టికల్ 370ను 5 ఆగస్టు 2019న రద్దు చేయడం జరిగింది.ఇది కాకుండా, వన్ నేషన్ వన్ హెల్త్ కార్డ్- ఆయుష్మాన్ సేవా కార్డ్ అమలు చేయబడింది మరియు దేశంలోని సుదూర ప్రాంతాల్లో విద్యుత్ వ్యవస్థను బలోపేతం చేయడానికి వన్ నేషన్, వన్ గ్రిడ్ అమలు చేయడం జరుగుతుందన్నారు. 2014 తర్వాత

మిగతా 3లో..

## పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు కామన్ డైట్

- ఉప ముఖ్యమంత్రిమంత్రి భట్టి విక్రమార్క

**గురుకులాల బిల్లుల చెల్లింపు**

**టీ మీడియా ,డిసెంబర్ 14బోనకల్ :**





రాష్ట్రంలో పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పడేలా ప్రజా ప్రభుత్వం కామన్ డైట్ కార్యక్రమాన్ని అమలు చేస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.శనివారం ఉప ముఖ్యమంత్రి, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ తో కలిసి మధిర నియోజకవర్గం బోనకల్ లోని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల బాలుర పాఠశాలలో కామన్ డైట్ మెనూ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. కొత్త డైట్ మెనూను డిప్యూటీ సీఎం ప్రారంభించారు. కామన్ డైట్ ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్ని డిప్యూటీ సీఎం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులు, తల్లిదండ్రుల అభిప్రాయాలను ఉప ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ,లి మానవ వనరులే రాష్ట్రంలో బలమైన వనరులని, వీరి అభివృద్ధితోనే రాష్ట్ర అభివృద్ధి ఆధారపడి ఉందని అన్నారు. రేపటి తెలంగాణ భవిష్యత్తు నేటి విద్యార్థులపై ఆధారపడి ఉందని, విద్యార్థులు బలమైన ఆహారం తీసుకుంటూ ఆరోగ్యవంతంగా ఎదిగే దిశగా ప్రజా ప్రభుత్వం ఆలోచించి చర్యలు తీసుకున్నదని అన్నారు. ప్రపంచంతో పోటీపడే విద్యార్థులను తయారు చేసేందుకు ప్రజా ప్రభుత్వం దృఢ నిశ్చయంతో అడుగులు వేస్తుందని, మంచి పౌష్టికాహారం

మిగతా 3లో..




## భారత రాజ్యాంగం.. ఎందరో మేధావుల ఆలోచన

- ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ

**టీ మీడియా, డిసెంబర్ 14, న్యూఢిల్లీ :**

రాజ్యాంగం.. ఆధునిక భారతదేశ డాక్యుమెంట్ (పత్రం) అని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా శనివారం లోక్‌సభలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ సభలో ప్రసంగించారు. భారత రాజ్యాంగం.. మన దేశం యొక్క తత్వశాస్త్రం నుండి ఆలోచనల నుండి లిఖించడం జరిగిందని రాహుల్ పేర్కొన్నారు. 'నేను గతంలో అభరు ముద్ర గురించి మాట్లాడాను. నిర్భయత, సత్యం, అహింస గురించి మాట్లాడాను. అభరు ముద్రకు సంబంధించి హౌస్‌లో వివిధ మతాల చిత్రాలను చూపించాను. ప్రపంచంలోనే ఎక్కువ కాలం తీసుకుని రాసిన లిఖిత రాజ్యాంగం.. మన భారత రాజ్యాంగమని పెద్దలు చెబుతారు. మన రాజ్యాంగం ఎందరో మేధావుల ఆలోచనల నుండి, దేశ తత్వశాస్త్రం నుండి రచించడం జరిగింది. రాజ్యాంగాన్ని చదివినప్పుడు...

మిగతా 3లో..

# రైతుల మార్చ్

- హర్యానాలో ఇంటర్నెట్ నిలిపివేత

**టీ మీడియా, డిసెంబర్ 14,హర్యానా :**




పంజాబ్, హర్యానా రైతులు పండించిన పంటకు ఎంఎస్‌పి (మద్దతు ధర)కి కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గత కొన్నిరోజులుగా ఆందోళనలు చేస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా శనివారం మధ్యాహ్నం 12 గంటల నుంచి శంభు సరిహద్దుల నుంచి 101 మంది రైతులు ఢిల్లీకి పాదయాత్ర చేపట్టనున్నారు. అయితే ఢిల్లీ రైతుల పాదయాత్ర చేపట్టబోయే కొన్ని గంటల ముందే హర్యానా ప్రభుత్వం ఇంటర్నెట్‌ని నిలిపివేస్తూ ఆదేశాలు జారీ చేసింది. రైతుల ఆందోళనల రీత్యా గ్రామాల్లో ప్రజాశాంతి నెలకొల్పడం కోసం హర్యానాలోని అంబాలా జిల్లాలో 12 గ్రామాల్లో మొబైల్ ఇంటర్నెట్ సేవల్ని నిలిపివేసింది. డిసెంబర్ 17 వరకు ఇంటర్నెట్ సేవల్ని నిలిపివేస్తున్నట్లు హోం శాఖ అదనపు కార్యదర్శి సుమితా మిశ్రా ఉత్తర్వులు జారీ చేశారు.

కాగా, రైతులు సంఘాలు ఇచ్చిన ఆందోళన పిలుపు మేరకు అంబాలా జిల్లాలో ఆందోళనలు, ఉద్రిక్తత వాతావరణం నెలకొనే అవకాశం ఉంది. ప్రజల ఆస్తులకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని హర్యానా అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, సిఐడి, డిప్యూటీ కమిషనర్ అంబాలా జారీ చేసిన ఉత్తర్వులు పేర్కొన్నాయి. రైతుల ఆందోళనల వల్ల ఉద్రికత్త పరిస్థితులు నెలకొనే అవకాశం ఉన్నందున అంబాలాలోని దంగ్‌దేహ్రీ, లె%ఎ%ఘర్, మనక్‌పూర్, దడియానా, బారి ఘెల్, ఛోటీ ఘెల్, లార్సా, కాలు మజ్రా, దేవి నగర్ (హీరా నగర్, నరేష్ విహార్), సద్దోపూర్, సుల్తాన్‌పూర్, కక్రు గ్రామాల్లో ప్రజాశాంతికి విఘాతం కలిగించకూడదనే ఉద్దేశంతో మొబైల్ ఇంటర్నెట్ సేవల్ని నిలివేస్తున్నట్లు హోంమంత్రిత్వశాఖ అదనపు కార్యదర్శి సుమితా మిశ్రా తెలిపారు. శనివారం ఉదయం 6 గంటల నుంచి డిసెంబర్ 17తేదీ రాత్రి 11.59 నిమిషాల వరకు ఈ సస్పెన్షన్ అమల్లో ఉంటుందని ఆయన పేర్కొన్నారు.ఎంఎస్‌పి చట్టబద్ధమైన హామీపై తమతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. రైతుల ఆందోళన వల్ల ఈ నెలలోనే హర్యానా ప్రభుత్వం 6 నుంచి 9వ తేదీ వరకు ఇంటర్నెట్ సేవల్ని నిలిపివేసింది.

# నేటి నుంచి గ్రూప్ 2 పరీక్షలు

- 1368 పరీక్షా కేంద్రాలు
- 2 రోజుల పాటు 5,51,847 మంది

**టి మీడియా, డిసెంబర్ 14, హైదరాబాద్‌బ్యూరో :**




తెలంగాణలో ఆదివారం, సోమవారం గ్రూప్ 2 పరీక్ష నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. 783 పోస్టుల భర్తీకి గ్రూప్ 2 నోటిఫికేషన్ ను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఇవ్వగా.. 5,51,847 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 58 రీజియన్ కేంద్రాల్లో 1368 పరీక్షా కేంద్రాలను ఎగ్జామ్ నిర్వహణ కోసం ఏర్పాటు చేశారు. డిసెంబర్ 15, 16 తేదీల్లో రెండు రోజుల పాటు నాలుగు పేపర్ల ఎగ్జామ్ జరగనుంది. డిసెంబర్ 9 నుంచే ఆన్ లైన్ లో హాల్ టికెట్లు అభ్యర్థులకు అందుబాటులో ఉంచారు.మొదటిరోజు పరీక్ష డిసెంబర్ 15 ('ఆదివారం) పేపర్ -1 ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, పేపర్ -2 మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు జరుగుతుంది. రెండో రోజు పరీక్ష డిసెంబర్ 16 (సోమవారం) పేపర్ 3 ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, పేపర్ 4 మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు జరుగుతుంది. ఒక్కో పేపర్ లో 150 ఆబ్జెక్టివ్ ప్రశ్నలు ఉంటాయి. సమాధానం రాసేందుకు అభ్యర్థులకుఓ ఎమ్ ఆర్ షీట్‌ను అందజేస్తారు. గ్రూప్ -2 పరీక్ష నిర్వహణకు 49,843 మంది విద్యాసంస్థల సిబ్బందిని కేటాయించారు. వీరితో పాటు జిల్లా కలెక్టర్ కార్యాలయ సిబ్బంది 1,719 మంది పాల్గొననున్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రూప్ -2 పరీక్షకు భారీ బందోబస్తును ఏర్పాటు చేయనున్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ ను అమలు చేయనున్నారు. పరీక్ష నిర్వహణకు 6,865 మంది పోలీసులతో భద్రత కల్పించనున్నారు. సీసీ కెమెరాలతో నిఘాలో పరీక్షలు జరుగుతాయి.అభ్యర్థులు గుర్తు పెట్టుకోవాల్సిన నిబంధనలుప్రతి పేపర్ పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే ఎగ్జామ్ సెంటర్ గేట్లు మూసివేస్తారు. ఉదయం 9.30, మధ్యాహ్నం 2.30 కి గేట్లు మూసివేతఉదయం 8.30 నుంచి,

మిగతా 3లో..

## రైతులపై టియర్ గ్యాస్ ప్రయోగం

### 17 మందికి గాయాలు..

3లో..

## ఆధార్ ఫ్రీ అప్‌డేట్ మరోసారి గడువు పెంపు

3లో..

# విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

- మెస్ , కాస్మోటిక్ చార్జీలలు పెంపు
- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**టీ మీడియా, డిసెంబర్ 14, వనపర్తి బ్యూరో :**

చదువుకు మించిన ఆస్తి లేదని ఉన్నత చదువులను అభ్యసిస్తే భవిష్యత్తులో ఉన్నతంగా ఉంటుందని విద్యార్థులు ఉన్నతమైన చదువుపై దృష్టి సారించాలని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నతమైన విద్య అందించేందుకు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శనివారం వనపర్తి నియోజకవర్గ పరిధిలోని పెద్ద మందడి మండలం వెల్టూరు గ్రామంలో గల మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల, వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని నాగవరంలో గల బీసీ వసతి గృహాలను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి సందర్శించారు.



విద్యార్థులతో మాట్లాడారు నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యాభివృద్ధి కోసం పలు చర్యలు చేపట్టిందని అందులో భాగంగానే విద్యార్థులకు కాస్మోటిక్ మిస్ చార్జీలను 40 శాతం పెంచి ఇస్తోందని ఆయన తెలిపారు. గతంలో 3 వ తరగతి నుంచి 7వ తరగతి వరకు చెల్లించే డైట్ చార్జీలను రూ.950 నుంచి రూ 1330కి పెంచిందని, అలాగే 8వ తరగతి నుంచి 10వ తరగతి వరకు రూ 1100 నుంచి రూ 1540 వరకు పెంచింది,ఇంటర్ నుంచి పీజీ వరకు రూ 1500 నుంచి 2000 వరకు పెంచినట్లు ఎమ్మెల్యే తెలియ జేశారు.అదేవిధంగా కాస్మోటిక్ చార్జీలను 8వ తరగతి నుంచి పదవ తరగతి వరకు,11 సంవత్సరాల పైబడ్డ బాలికలకు 75 రూపాయల నుంచి 275 రూపాయలకు కాస్మోటిక్ చార్జీలను పెంచారు. 3వ తరగతి నుంచి 7వ తరగతి వరకు బాలుర కటింగ్ చార్జీలను రూ 62 నుంచి 150 రూపాయలకు పెంచింది.8వ తరగతి నుంచి పదవ తరగతి వరకు 11 సంవత్సరాల పైబడిన బాలురులకు రూ. 62 నుంచి 200 వరకు కటింగ్ చార్జీలను పెంచినట్లు ఎమ్మెల్యే తెలియజేశారు. పదేళ్ల బీఅర్ఎస్ పాలనలో విద్యావ్యవస్థ నిర్వీర్యం అయిపోయిందని నేడు కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో ఉన్నత విద్యతోపాటు క్రీడలపై కూడా ప్రత్యేక దృష్టిసారించి తగిన చర్యలు చేపడుతుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎమ్మెల్యే సమక్షంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి తూడిమేగా రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెల్టూరు మండలం నాయకులు మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి బాలచంద్రయ్య మాజీ ఎంపిటిసి రామచంద్రయ్య వనపర్తి పట్టణం బీసీ వసతి గృహాల్లో కాంగ్రెస్ పార్టీ పిసిసి డెలిగేట్ తైలం శంకర్ ప్రసాద్, పట్టణ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు, దిశా కమిటీ సభ్యురాలు ధనలక్ష్మి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**టీ మీడియా, డిసెంబర్ 14, వనపర్తి బ్యూరో :**

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కోసం, వారి భవిష్యత్తు కోసం ఎంతో వెచ్చిస్తోందని విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పేర్కొన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వసతి గృహాల్లో ఉండి చదువుకునే విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచిన నేపథ్యంలో శనివారం మర్రికుంటలోని తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాలకు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ కొత్త కామన్ డైట్ మెనూ చార్ట్ ను ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ పిల్లల శారీరక మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించే విధంగా ప్రభుత్వం కొత్త డైట్ మెనూ ప్రారంభించిందని చెప్పారు. ఈ కొత్త డైట్ మెనూ ద్వారా విద్యార్థులకు చక్కటి ఆహారం లభించనుందని చెప్పారు. ప్రభుత్వ వసతి గృహాల్లో చదువుకునే విద్యార్థులకు 40 శాతం మెస్ చార్జీలు, దాదాపు 200 శాతం కాస్మటిక్ చార్జీలు ప్రభుత్వం పెంచిందని చెప్పారు. ఇతర రాష్ట్రాల్లో ఎక్కడ రెసిడెన్షియల్ స్కూల్ లేదా కాలేజీ అనే కాన్సెప్ట్ లేదని, కేవలం మన రాష్ట్రంలో మాత్రమే ఇంత గొప్ప కాన్సెప్ట్ ఉందని అన్నారు. కాబట్టి విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాల్ని, ఈ సదుపాయాలను చక్కగా వినియోగించుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో జరగబోయే ఇంటర్ బోర్డు పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన నలుగురు విద్యార్థులను హైదరాబాద్ లోని ఐఐటీ లేదా ఉస్మానియా యూనివర్సిటీల సందర్శనకు తీసుకువెళ్తానని కలెక్టర్ చెప్పారు. ఉన్నత లక్ష్యాలను పెట్టుకొని విద్యార్థులు వాటిని సాధించాలని సూచించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రుల ద్వారా బయటనుంచి ఎలాంటి ఆహార పదార్థాలను తెప్పించుకోవద్దని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా విద్యార్థులు ఆటలాడిన తర్వాత పరిశుభ్రతను పాటించాలని, తినే ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవాలి అని చెప్పారు. కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాలలో మెస్ కమిటీ ఉందా అని అడిగారు. తప్పనిసరిగా మెస్ కమిటీ ఉండాలని విద్యార్థులు తమకు వచ్చే ఆహార పదార్థాలు వాటి సామాగ్రిపై పర్యవేక్షణ ఉంచాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఏర్పాటు చేసిన సాంస్కృతిక నృత్య కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి ఖగవాన్, గిరిజన సంక్షేమ పాఠశాల ప్రిన్సిపల్ సరస్వతి, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.






# డంపింగ్ యార్డ్, స్మశానవాటిక పరిశీలించిన ఎమ్మెల్యే

**టీ మీడియా, డిసెంబర్ 14, వనపర్తి బ్యూరో :**

వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని పట్టణ డంపింగ్ యార్డ్, సమీపంలోని 10వ వార్డ్ స్మశాన వాటికను శనివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేగా రెడ్డి పరిశీలించారు. డంపింగ్ యార్డ్ లోని సమస్యలను స్థానిక కౌన్సిలర్ జయసుధ మధు గౌడ్ ని అడిగి తెలుసుకున్నారు. స్మశాన వాటికకు సరిపడా స్థలం లేదని తెలుసుకున్న ఎమ్మెల్యే కొత్త స్మశాన వాటికకు స్థలం సేకరించాలని, దానికి తగిన సర్వే నిర్వహించాలని వనపర్తి ఎమ్మార్వోకు ఆదేశాలను జారీ చేశారు. డంపింగ్ యార్డ్ లో ఉన్న బోరుకు మోటర్ బిగించి నీటి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సింగల్ ఇండో డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, యాపర్ల రాంరెడ్డి, పార్టీ కార్యకర్తలు నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

- డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి

ఏఐపీసీ స్టేట్ కోఆర్డినేటర్

**టీ మీడియా, డిసెంబర్ 14, వనపర్తి బ్యూరో**

పెబ్బేరు మండలం తిప్పాయిపల్లి గ్రామంలో గంగారాం ఆంజనేయులు మరణించిన సంగతి గ్రామ అధ్యక్షులు ఎల్లస్వామి నాయుడు. ద్వారా తెలుసుకున్న వనపర్తి నియోజకవర్గం యువ నాయకులు డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి వారి కుటుంబాలకు దహన సంస్కారాల ఖర్చు నిమిత్తం ఆర్థిక సహాయం చేయాలని తెలపడం ద్వారా వారి కుటుంబాల వద్దకు వెళ్లి ఆర్థిక సహకారం అందించిన గ్రామ అధ్యక్షులు ఎల్లస్వామి నాయుడు. సింగల్ విండో మాజీ డైరెక్టర్ కొండారెడ్డి ,యువ నాయకులు నవీన్ కుమార్ గౌడ్,ఎస్సీ సాయిలు, శివరాములు, నర్సింహా, కురుమూర్తి, ఎదుల ఆంజనేయులు, లక్ష్మి నారాయణ, సాగర్, రాంబాబు, తెలుగు మన్యం , జిక్కి ఆంజనేయులు, ఎదుల రాజు, షాపి, మీట్టు , బిచ్చన్న, ఫోటో గ్రాఫర్ ఆంజనేయులు గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.





## ఆర్కేపీలో ఎస్‌బిఐ హౌసింగ్ లోన్ మేళ

**టీ మీడియా, డిసెంబర్ 14, రామకృష్ణాపూర్:**

క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లో ఎస్ బి ఐ హౌసింగ్ లోన్ మేళ శనివారం ఆర్కెపి బ్రాంచ్ మేనేజర్ జి.గోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో రితేష్ కుమార్ గుప్త,రజని భూమర్, ఎగ్జిక్యూటివ్ నగేష్, చంద్రమోహన్, పాల్గొన్నారు.

## వివాహా వేడుకలో పాల్గొన్న జిల్లెల

**టీ మీడియా, డిసెంబర్ 14, వనపర్తి బ్యూరో :**



గోపాల్ పేట మండలం తిరుమలపురం గ్రామంలో పెద్దగూడెం పుల్లయ్య కుమారుడు మహేష్ వివాహా వేడుకలో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి .చిన్నారెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




## యాసంగిలో కోయిల్ సాగర్ ప్రాజెక్ట్ సాగునీరు

- ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి

**టీ మీడియా, డిసెంబర్ 14, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా కలెక్టరేట్ లో కోయిల్ సాగర్ ఆయకట్టు రైతులకు యాసంగిలో సాగునీరు అందించేందుకు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్రెడ్డి,ఇరిగేషన్శాఖఅధికారులు. అనంతరం ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ కోయిల్ సాగర్ ప్రాజెక్టు కింద ఆయకట్టు రైతులకు ఈ యాసంగిలో 5 విడతలుగా సాగు నీరందిస్తామన్నారు, తొలివిడత డిసెంబర్ 25 న నీటిని విడుదల చేస్తామని తెలియజేశారు.

## విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కాంగ్రెస్ నాయకులు

**టీ మీడియా, డిసెంబర్ 14, వనపర్తి బ్యూరో :**



శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో ఎస్సీ బాయ్స్ హాస్టల్ లో వనపర్తి డిడబ్ల్యూఓ లక్ష్మమ్మ , ఎంపీడీఓ హరి నారాయణ ఆధ్వర్యంలో శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో ఎస్సి బాయ్స్ హాస్టల్లో విద్యార్థుల డైట్ కాస్మోటిక్ ఛార్జిల పెంపు కార్యక్రమనికి ముఖ్య అతిధిగా శ్రీరంగాపూర్ జడ్పిటిసి సభ్యులు వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం రాజేంద్ర ప్రసాద్ యాదవ్ , శ్రీరంగాపూర్ మండల అధ్యక్షులు బి.రాములు యాదవ్ విద్యార్థులతో మాట్లాడుతూ హాస్టల్లో ఉన్నటువంటి పెరిగిన కాస్మోటిక్ చార్జీలు,డైట్ చార్జీల సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకొని , అలాగే విద్యార్థులతో పాటు భోజనం కూడా చేశారు విద్యార్థులు మాట్లాడుతూ వారు అంత చాలా సంతోషంగా ఉన్నాము అన్ని కాంగ్రెస్ రేవంత్ సర్కార్ మాకు డైట్ ఛార్జింగ్ లు మేసు ఛార్జింగ్ పెంచడం వలన మాకు చాలా సంతోషంగా ఉంది విద్యార్థులు వ్యక్తం చేశారు. ఇటీ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల అధ్యక్షులు బి.రాములు యాదవ్ ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రామచందర్,మండల రైతు కమిటీ అధ్యక్షుడు రాముడు, ఈ రంగాపురం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంగాధర్ యాదవ్, టీచర్ కురుమన్న, గ్రామ ఉపాధ్యక్షులు రామరాజు,టౌన్ ఎస్సీ సెల్ శ్రీను, మండల సోషల్ మీడియా సోప్పరి రమేష్, గంగన్న, బహుజన రమేష్, రవి,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన ఏఎస్సైని అభినందించిన జిల్లా ఎస్పీ

**టీ మీడియా, డిసెంబర్ 14, వనపర్తి బ్యూరో :**



పదోన్నతి ద్వారా బాధ్యత మరింత పెరుగుతుందని, ప్రజలకు సమర్ధవంతంగా సేవలందించడం ద్వారా పోలీసుశాఖ గౌరవం పెరిగేలా పని చేయాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. శనివారం వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసురెడ్డి ఏఎస్సైగా పదోన్నతి పొందినందున శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలలో ఎస్పీ ఒక స్టార్ ను అలంకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరావు, డిసిఆర్, డిఎస్పీ, ఉమామహేశ్వరావు, వనపర్తి సీఐ కృష్ణ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నరేష్, తదితరులు ఉన్నారు.

# నీరుగారుతున్న చెత్త డంపింగ్ యార్డు లక్ష్యం

- దయానంద్ ముదిరాజ్

**టీ మీడియా, డిసెంబర్ 14, వనపర్తి బ్యూరో :**



వనపర్తి పట్టణ నాగవరం శివారులో వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి చెత్త డంపింగ్ యార్డ్ ను వనపర్తి నియోజకవర్గ కంటెస్టడ్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్ సందర్శించారు. వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో నాలుగున్నర ఎకరాల విస్తీర్ణంలో లక్షలు వేచించి చెత్త రీసైకిలింగ్ డంపింగ్ యార్డ్ ను ఏర్పాటు చేయడం జరిగింది. కానీ ప్రస్తుతం ఆ చెత్త రీసైక్లింగ్ డంపింగ్ యార్డ్ లో యంత్రాలు పనిముట్లు లేకపోవడంతో వనపర్తి పట్టణ మున్సిపాలిటీ పరిధిలో సేకరించిన అటువంటి తడి చెత్త, పొడి చెత్తను నాగవరం శివారులో డంపింగ్ యార్డ్ లో గుట్టల మధ్య చెత్త మొత్తం గుట్టలుగా పేర్చడం జరిగింది. గతంలో ఈ చెత్త డంపింగ్ యార్డ్లో పనిముట్లు, యంత్రాలు ఉన్నట్లుగా స్థానికులు తెలియజేస్తున్నారు. కానీ ఇప్పుడు ఆ యంత్రాలు ఏమైనవి అని ప్రశ్నార్థకం? ప్రస్తుతం రీసైక్లింగ్ యంత్రాలు లేకపోవడంతోటి చుట్టు పరిసర ప్రాంతాలు మొత్తం దుర్గంధం వెదజల్లడంతోపాటు ఆ చెత్తను కాల్చడం వల్ల పర్యావరణ కాలుష్యం భారీ ఎత్తున జరుగుతుంది. ఈ చెత్త రీసైక్లింగ్ కాంట్రాక్టర్ , అధికారుల వైఫల్యం వల్ల ప్రజాధనం వృధా అవుతుంది. ఇప్పటికైనా స్థానిక నాయకులు ఉన్నత అధికారులు స్పందించి ఈ చెత్త రీసైక్లింగ్ ఆగిపోవడానికి గల కారణాలేంటి? వేల టన్నుల చెత్త ఒకే చోట చేర్చడం వల్ల చుట్టూ ప్రక్కల వారికి వ్యాదులు ప్రభవించే అవకాశం ఉంది .ప్రజా ఆరోగ్యం, ప్రజా శ్రేయస్సు దృశ్య త్వరలో వాడుకలకు తీసుకొనిరావాలని కోరారు.





## నివాళులు అర్పించిన చిన్నారెడ్డి

**టీ మీడియా, డిసెంబర్ 14, వనపర్తి బ్యూరో :**

ఘణపురం మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవుజ్యానాయక్ తల్లి మరణించిన విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లు అర్పించడం జరిగింది. చిన్నారెడ్డి దేవుజ్యా నాయక్ వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారిని ఓదార్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలం కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## హాస్టలను సందర్శించిన ఎమ్మెల్యే

**కిమీడియా, డిసెంబర్ 14 ,ఆత్మకూరు:**



ఆత్మకూరు,అమరచింత మండల కేంద్రంలో సాంఘిక సంక్షేమ బాలికల మరియు బాలుర వసతి గృహాలలో ఏర్పాటు చేసిన విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశంలో పాల్గొన్న మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత ప్రభుత్వం కొన్ని సంవత్సరాలుగా విద్యార్థుల మెస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు పెంచలేదు. దానివల్ల పాఠశాలలో విద్యార్థులకు సరైన వసతులు కల్పించడంలో అనేక సమస్యలు ఎదురయ్యేవని తెలిపారు. విద్యార్థులకు సరైన వసతులు కల్పించేందుకు గాను మన ప్రజా ప్రభుత్వం డైట్ చార్జీలను 40 శాతం అలాగే కాస్మోటిక్ చార్జీలను 200 శాతం పెంచిందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, మండల నాయకులు మరియు గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.



## మారుమ్రోగిన అయ్యప్పస్వామి నామస్మరణం

**టీ మీడియా, డిసెంబర్ 14, వనపర్తి బ్యూరో :**

ఇరుముడి స్వాముల శరణ గోషతో మారు మ్రోగిన అయ్యప్ప స్వామి నామస్మరణం. స్వాములకు సాదరంగా వీడ్కోలు పలికిన మాజీ మంత్రి. 41రోజులు అయ్యప్ప నామ స్మరణతో కఠినదీక్ష చేసి ఇరుముడి ధరించి శబరివెళుతున్న అయ్యప్ప స్వాములకు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సాదరంగా వీడ్కోలు పలికారు. అయ్యప్ప ఆలయాన్ని సందర్శించి స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇరుముడి కట్టుకుంటున్న ముత్తు కృష్ణ గురుస్వామినీ సన్మానించారు. స్వాములందరిని పేరు పేరునా పలకరించి మీ ప్రయాణం క్షేమముగా జరగాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ లోక కళ్యాణం కోసం కఠిన దీక్ష చేసిన స్వాములకు ఆ అయ్యప్పస్వామి కృపా కటాక్షాలు కలగాలని కోరారు. శబరిమల యాత్రకు బయలుదేరిన అయ్యప్ప స్వాములకు రావుల.చంద్రశేఖర్ రెడ్డి ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు. క్షేమంగా యాత్ర సాగి స్వామి కృపా కటాక్షాలు కలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు లక్ష్మినారాయణ,వాకిటి. శ్రీధర్, బీచూపల్లీ యాదవ్, నందిమల్ల. అశోక్,మాజీ చైర్మన్ గట్టు యాదవ్,పి.రమేష్ గౌడ్,కౌన్సిలర్స్ బండారు. కృష్ణ, నాగన్న యాదవ్, జాత్ర నాయక్,చంద్రశేఖర్ నాయక్,రవి ప్రకాష్ రెడ్డి, రఘువర్ధన్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. బీచుపల్లి యాదవ్ గురుస్వామి శబరిమల దర్శనార్థం వెళుతున్న స్వాములను శాలువాలతో సత్కరించి సాగనంపారు.



# అంబులెన్స్‌లు ఏర్పాటు చేయాలని బిజెపి ధర్నా


**టీ మీడియా ,డిసెంబర్ 14, చిన్నచింతకుంట:**

చిన్న చింతకుంట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 108,102 అంబులెన్స్ లు ఏర్పాటు చేయాలంటూ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లిన స్పందించకపోవడంతో బిజెపి నాయకులు ప్లకార్డులు పట్టుకుని ఆసుపత్రి ముందు బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు నంబిరాజు ,కుర్వ రమేష్ మాట్లాడుతూ%ఔ% మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో గత 40 రోజుల నుండి 108,102 అంబులెన్సులు అందుబాటులో లేకపోవడం వల్ల రోగులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని తెలిపారు. ప్రమాదవశాత్తు ఎవరికైనా ఏదైనా జరిగితే మెరుగైన వైద్యం కోసం క్షతగాత్రులను జిల్లా కేంద్రాలకు తరలించడానికి ఎన్నో వ్యయప్రయాసలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అంబులెన్స్ లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. దీంతో స్పందించిన డాక్టర్ శిరీష ఉన్నత అధికారులతో మాట్లాడి అంబులెన్స్ లు ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు చంద్రుడు, ఎర్ర వెంకటన్న, వెంకటేశ్వర్ రెడ్డి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి రాము, నరేందర్ జి నాగన్న, హనుమంతు, ఎల్. రవి, వెంకటేష్,మాసన్న,శంకర్, బోయ చంద్రన్న, గొల్ల శ్రీనివాసులు,ఎం రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# రెవిన్యూ డివిజన్ చేస్తా

- ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**టీ మీడియా, డిసెంబర్ 14, ఆత్మకూరు:**



ఆత్మకూర్ రెవిన్యూ డివిజన్ కోసం ఎంపీడీవో కార్యాలయంలో జేఏసీ నాయకులతో మాట్లాడిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆత్మకూర్ మక్తల్ రెవిన్యూ డివిజన్ కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో రెవిన్యూ డివిజన్ గురించి మాట్లాడుతానని, నారాయణపేట జిల్లాలో మక్తల్ డివిజన్ కావడం చాలా అవసరమని, వనపర్తి జిల్లాలో ఆత్మకూర్ కూడా డివిజన్ కావడం చాలా ముఖ్యమని, వెనకబడిన ప్రాంతాలు డివిజన్ అయితే అభివృద్ధి బాట పడతాయని, ఈ డివిజన్లో యొక్క ఫైల్ సీఎం దగ్గర ఉందని, త్వరలో ఐఏఎస్ అధికారులతో చర్చించి ఏ మండలాలు ఎక్కడెక్కడ కలపాలో అధికారులతో మాట్లాడి మక్తల్, ఆత్మకూరులను రెవిన్యూ డివిజన్ చేస్తానని మక్తల్ ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

# పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు

- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**టీ మీడియా, డిసెంబర్ 14, వనపర్తి బ్యూరో :**

జిల్లాలోని 31 పరీక్షా కేంద్రాలలో హాజరు కానున్న 8569 మంది అభ్యర్థులు. డిసెంబర్ 15,16 తేదీలలో డిజిపిఎస్సి ఆధ్వర్యంలో జరగనున్న గ్రూప్-%××% పరీక్షల నేపథ్యంలో పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని ఈ రోజు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఒక ప్రకటనలో తెలిపారు.డిసెంబర్ 15, 16 తారీఖులలో జిల్లా వ్యాప్తంగా 31 పరీక్షా కేంద్రాలలో నిర్వహించే గ్రూప్-%××% పరీక్షల సందర్భంగా డిసెంబర్ 15 ఉదయం 6:00 గంటల నుంచి డిసెంబర్ 16 సాయంత్రం 6:00 వరకు అంక్షలు అమలులో ఉంటాయని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా మొత్తం మంది అభ్యర్థులు హాజరుకానున్నారని,కవనపర్తి జిల్లాలో 31 పరీక్షా కేంద్రాలలో జరగనున్న ఈ పరీక్షల కోసం మొత్తం 200 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.పరీక్షా కేంద్రాలకు 200 మీటర్ల దూరంలో గుంపులుగా వుండరాదని,ఎలాంటి సభలు,సమావేశాలు,ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, ధర్నాలు,ప్రచారాలకు అనుమతి లేదని పేర్కొన్నారు.పరీక్షా సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్,జిరాక్స్



షాపులు,స్టేషనరీ దుకాణాలు మూసివేసేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు,రాజకీయ పార్టీలు,వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు.అదే విధంగా పరీక్షా సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 బిఎన్ఎస్ఎస్ సెక్షన్ అమలు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# భార్య, రెండేళ్ల కుమారుడిని హత్య

## -భర్త సూసైడ్



**టీ మీడియా, డిసెంబర్ 14,హైదరాబాద్, డిసెంబర్ 13:** అనుమానం నిండు కుటుంబాన్ని బలితీసుకుంది. ఆవేశంలో భార్య గొంతు కోసి, కుమారుడి గొంతు నులిమి హత్య చేశాడు. భార్యకు మరో వ్యక్తితో వివాహేతర సంబంధం ఉందన్న అనుమానం ఈ దారుణానికి దారి తీసింది. అనంతరం తానూ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. చివరకు ఐదేండ్ల చిన్నారిని అనాథగా మారింది. ఈ హృదయ విదారక ఘటన హైదరాబాద్‌లోని బేగంబజార్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం తెల్లవారు జామున 3 గంటల సమయంలో చోటు చేసుకుంది. అబిడ్స్ ఏసీపీ చంద్రశేఖర్, బేగంబజార్ ఇన్‌స్పెక్టర్ విజయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం..ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రం ఫిరోదాబాద్‌కు చెందిన ఎండీ సిరాజ్ అలీ (40) కుటుంబంతో సహా ఏడేళ్ల క్రితం బతుకు దెరువు కోసం హైదరాబాద్‌కి వచ్చాడు. ఎండీ సిరాజ్ అలీకి హేలియాతో 2017లో వివాహమైంది. ఇక్కడ బేగంబజార్ తోప్‌ఖానా ప్రాంతంలో ఓ అద్దె ఇంట్లో ఉంటూ గాజుల దుకాణంలోపనిచేస్తూకుటుంబాన్నిపోషించుకుంటున్నాడు. వీరికి అలీజాన్ (5), హైజాన్ (2) ఇద్దరు పిల్లలు. భార్యా పిల్లలు ఉత్తర్‌ప్రదేశ్‌లోని సొంత గ్రామంలో ఉంచి నగరంలో పనిచేసి రెండేళ్ల కోసారి ఊరికి వెళ్లి వచ్చేవాడు. ఈ క్రమంలో ఈ యేడాది నవంబర్‌లో ఊరికి వెళ్లిన సిరాజ్ డిసెంబర్ 10న తన భార్య, పిల్లలను నగరానికి తీసుకొచ్చి తనతోపాటే అద్దె ఇంట్లో కాపురం ఉన్నాడు. అయితే సిరాజ్‌కు భార్య ప్రవర్తనపై అనుమానం కలిగింది. వేరొక వ్యక్తితో అక్రమ సంబంధం ఉందంటూ నిత్యం గొడవపడేవాడు. ఈ క్రమంలో గురువారం రాత్రి భార్యతో మరోమారు గొడవపడ్డాడు. గొడవ ముదరడంతో సిరాజ్ ఉన్మాదిగా మారి శుక్రవారం ఉదయం 3 గంటల సమయంలో భార్య హేలియాను కత్తితో గొంతు కోసి చంపాడు. తన రెండేళ్ల కుమారుడు హైజాన్‌ను కూడా గొంతు నులిమి హత్య చేశాడు. అనంతరం హిందీలో సూసైడ్ నోట్ రాసి అతను కూడా ఫ్యానుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.తెల్లవారు జామున 4 గంటల సమయంలో నిద్ర లేచిన పెద్ద కుమారుడు అలీజాన్ తల్లి హేలియా రక్తపు మడుగులో పడి ఉండటాన్ని చూసి తీవ్రంగా ఏడుస్తూ ఇరుగు పొరుగును నిద్రలేపాడు. స్థానికులు అక్కడికి చేరుకునే సరికి సిరాజ్, హేలియా, వీరి రెండేళ్ల కుమారుడు విగతజీవులుగా కనిపించారు. వెంటనే 100కు కాల్ చేసి, పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకొన్న పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. భార్యపై అనుమానంతోనే హత్య చేసినట్లు సూసైడ్ నోట్ ద్వారా పోలీసులు గ్రహించారు. తాము చనిపోయిన అనంతరం తమ మృతదేహాలను స్వస్థలానికి తీసుకెళ్లాలని తల్లిదండ్రులకు తెలిపాలని సిరాజ్ అందులో రాశాడు. దీంతో పోలీసులు సిరాజ్, హేలియా కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. పోస్టుమార్టం అనంతరం సిరాజ్ సోదరుడికి మృతదేహాలను అప్పగించారు. అనంతరం మృతదేహాలను ఉత్తర్‌ప్రదేశ్‌లోని స్వస్థలానికి కుటుంబ సభ్యులు తీసుకెళ్లారు.

## నేటి నుంచి గ్రూప్ 2 పరీక్షలు

**(మొదటి పేజీ తరువాయి..)**

మధ్యాహ్నం 1.30 నుంచి పరీక్ష కేంద్రంలోకి అభ్యర్థులను అనుమతి ఇస్తారు.పరీక్ష హాల్ లోకి బ్లూ ఆర్ బ్లాక్ బాల్ పాయింట్ పెన్, పాస్ ఫోటో అంటించిన హాల్ టికెట్ తో పాటు ఏదైన ప్రభుత్వ ఫోటో ఐడెంటింటి కార్డు తీసుకొని రావాలి.ఎలక్ట్రానిక్ వస్తువులు, పేపర్లు, అదనపు స్టేషనరీ ని అనుమతించరు. మంగళసూత్రం, గాజులు వంటివి మాత్రమే అనుమతి ఇస్తారు. ఇతర ఆభరణాలను కూడా అనుమతించరు. షఉస్ ధరించిన వారిని పరీక్ష కేంద్రంలోకి అనుమతించరు.పరీక్షా కేంద్రాలను ఒకరోజు ముందుగానే చూసుకొని సరైన సమయంలో ఎగ్జామ్ కేంద్రానికి చేరుకోవాలి.టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం కీలక వ్యాఖ్యలు..ఈ సందర్భంగా టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం మాట్లాడుతూ.. ఈనెల 15, 16 తేదీల్లో గ్రూప్ 2 నిర్వహిస్తున్నాం. 5.51 లక్షల మంది అభ్యర్థులు ఈ పరీక్షలు రాయనున్నారు. 2022లో నోటిఫికేషన్ ఇచ్చాము.. గత వారంలో సుప్రీంకోర్టు, హైకోర్టు కేసుల నుంచి గెలిచాం. మొత్తం 75 వేలమంది సిబ్బంది విధుల్లో పాల్గొంటున్నారు.75 శాతం మంది ఇప్పటి వరకు హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకున్నారు. 783 పోస్టులకు పరీక్ష.. ఒక్కొక్కరి ఉద్యోగానికి కనీసం 70 మంది పలుపంచుకుంటున్నారు. ఆ ఒక్క పోస్ట్ నాదే అనే కాన్ఫిడెన్స్ తో పరీక్ష రాయండి. ఎలాంటి అపోహలు వద్దు.. మెరిట్ వచ్చేలా చూసుకోండి.. ఉద్యోగం మీదే.

ఓ ఎమ్ ఆర్షీట్ ను అభ్యర్థులు పక్కాగా చెక్ చేసుకోవాలి.. ఎవరి ఓ ఎమ్ ఆర్ షీట్ వారికే ఉంటుంది. బయోమెట్రిక్ లేకుండా పరీక్ష రాసేందుకు వీలు లేదు. ఒకవేళ పరీక్ష రాసినా అది వ్యాలీడ్ కాదు.. వాల్యుయేషన్ అవ్వదు. గ్రూప్ 2 గతంలో ఇచ్చినపుడు భర్తీకి 4 ఏండ్ల సమయం పట్టింది. 2015 నుంచి 2019 వరకు టైం పట్టింది. కానీ ఈసారి తక్కువ సమయంలో భర్తీ చేస్తున్నాం. గ్రూప్ 2 కు పూర్తిస్థాయిలో మేము సన్నద్ధంగా ఉన్నాం. %ఉ‍ూజ% ని, మీ మెరిట్ ను నమ్మండి. మీ మదర్ లాంటిది.. ఎలాంటి అపోహలు లేకుండా ప్రశాంతంగా పరీక్ష రాయండి. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఉంటాయి. 58 స్టోరేజీ పాయింట్లలో షీట్లు, ప్రశ్న పత్రాలు ఉంటాయి. అభ్యర్థులకు తప్ప అందులో ఏ ప్రశ్నలు ఉన్నాయో ఎవరికీ తెలియదు. టి జి పి ఎస్సీ ప్రక్షాళన కోసం ఢిల్లీకి %ఉ‍ూజ% సభ్యులు వెళ్తున్నారు. ఈనెల 18, 19 తేదీల్లో ఢిల్లీకి సభ్యులు అంతా కలిసి వెళ్తున్నాం. 18న ఉదయం యు పి ఎస్సీ ఆఫీస్ లో గైడ్ లైన్స్ తీసుకుంటాం. 19 న %ూజ% కమిషన్ ఆఫీస్ కు వెళ్తున్నాం.. సాయంత్రం చైర్మన్ తో భేటీ ఉంటుంది. పారదర్శకంగా పరీక్షల నిర్వహణ కోసం అధ్యయనం చేసేందుకు వెళ్తున్నాం. జనవరి నాటికి ప్రభుత్వానికి దీనిపై నివేదిక అందజేసి తర్వాత రిక్రూట్‌మెంట్ కు పూర్తిస్థాయిలో సన్నద్ధమవుతాం. కేరళ, కర్ణాటక, మహారాష్ట్ర, పబ్లిక్ సర్వీస్ కమిషన్ తెలంగాణలో పర్యటించనుంది. జనవరిలో వారు వచ్చే అవకాశం ఉంది. కేవలం 5 వేల అభ్యర్థుల నియామకాలపై మాత్రమే ఫోకస్ పెడుతోంది. కింది స్థాయి నుంచి పైస్థాయి వరకు అన్ని సెక్షన్లలో నియామకాలు చేపడుతోంది .టి జి పి ఎస్ సిఅంటే కమిట్ మెంట్, స్పీడ్ అనేది అభ్యర్థులకు నమ్మకం కలిగేలా చూస్తాం. ప్రిలిమ్స్, మెయిన్స్ లాంటి వాటిని 6 నుంచి 9 నెలల్లో పరీక్ష ప్రక్రియ పూర్తిచేస్తాం. సింగిల్ పరీక్ష ఉన్నవాటిని 6 నెలల్లోనే భర్తీ చేస్తాం. జనవరి నుంచి మార్చి మధ్యలో గ్రూప్ 3 పరీక్ష ఫలితాలు రిలీజ్ చేస్తాం. నేను ఇటీవలచైర్మన్ గా బాధ్యతలు తీసుకున్నా. సిలబస్ మాత్రమే మేము ఇస్తాం. ఏ పుస్తకాలు చదవాలన్నది మేము చెప్పము.. అది అభ్యర్థుల ఇష్టం.. ఎందుకంటే మేము ఎలాంటి పుస్తకాలు ముద్రణ చేయడం లేదు.. ఏ పుస్తకాలు చదవాలన్నది మేము చెప్పకూడదు. కొత్త నోటిఫికేషన్లను జాబ్ క్యాలెండర్ ప్రకారం చూసి జనవరి నాటికి కొత్త నోటిఫికేషన్ పై స్పష్టత ఇస్తాం. అరగంట ముందే గేటుకు తాళాలు వేస్తాం.. అభ్యర్థులు గంట ముందే కేంద్రాలకు వెళ్లిపోవాలి. తేదీలు క్లాష్ అయితే.. 5 వేలమంది రాసే పరీక్ష కోసం 5 లక్షల మంది అభ్యర్థుల జీవితాలను ఇరకాటంలో పెట్టలేం. .టి జి పి ఎస్ సిచిన్న సంస్థ.. కానీ రాష్ట్రస్థాయిలో అన్ని నియామకాలు చేపట్టే సంస్థ. అన్ని కేంద్రాల్లో ఏర్పాట్లపై స్పష్టత ఇచ్చాం. పరీక్ష నిర్వహించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ. గ్రూప్ 2 పరీక్షను కూడా సి బి టి విధానంలో నిర్వహించవచ్చు. కానీ 28 వేల మంది రాసేందుకు మాత్రమే అవకాశం ఉంది. దీనివల్ల పరీక్షకు 25 రోజులకు పైగా సమయం పట్టే అవకాశం ఉంది. మార్చి నెలాఖరులో గ్రూప్ 2 పరీక్ష ఫలితాలు రిలీజ్ చేస్తాం. కొత్తగా 80 మందిని డిప్యుటేషన్ విధానంలోతీసుకుంటున్నాం అన్నారు.



## కల్తీ నెయ్యిపై సుప్రీంకోర్టుకు సిట్

# ప్రాథమిక నివేదిక

**టీ మీడియా,డిసెంబర్ 14,అమరావతి :**

శ్రీవారి లడ్డూ ప్రసాదానికి ఉపయోగించే నెయ్యిని కల్తీ చేసిన వ్యవహారంలో సుప్రీంకోర్టు నియమించిన సిట్ ప్రాథమిక నివేదిక సమర్పించినట్లుగా తెలుస్తోంది. సీబీఐ డైరక్టర్ పర్యవేక్షణలో ఇద్దరు సీబీఐ, ఇద్దరు రాష్ట్ర పోలీసు అధికారులు, ఒక ఎఫ్ఎస్ఎస్ఐ అధికారి నేతృత్వంలో సిట్ దర్యాప్తు జరుపుతోంది. తిరుపతిలో ప్రత్యేక ఆఫీసు ఏర్పాటు చేసుకుని .. కింది స్థాయిలో దర్యాప్తు చేయడానికి సిబ్బందిని కూడా ఏర్పాటు చేసుకుని గత కొన్ని రోజులుగా ఈ దర్యాప్తు చేస్తున్నారు.

దర్యాప్తులో వెల్లడయిన అంశాల ఆధారంగా సుప్రీంకోర్టుకు ప్రాథమిక నివేదికను సిట్ సమర్పించినట్లుగా తెలుస్తోంది. నెయ్యి ప్రొక్యూర్ మెంట్ దగ్గర నుంచి ఎలా నెయ్యి సరఫరా చేశారు%ొ%ఎవరి పేరుతో ఎవరు సరఫరా చేశారు అనే వివరాలు కూడా పొందు పరిచినట్లుగా తెలుస్తోంది. ల్యాబ్ టెస్టులు సహా కీలక అంశాలను ప్రాథమిక నివేదికలో సుప్రీంకోర్టుకు నివేదించినట్లుగా తెలుస్తోంది. సుప్రీంకోర్టు తదుపరి విచారణ తర్వాత మరింతగా దర్యాప్తు చేసే అవకాశం ఉంది.

పదేళ్ల పాటు తిరుమల తిరుపతి దేవస్థానం నిధుల్ని బొక్కేయడానికి ఇష్టం వచ్చినట్లుగా టెండర్లు ఇచ్చి నాసిరకం సామాన్లను కొనిపించి లడ్డూ నాణ్యతను దెబ్బతీశారని తీవ్రమైన ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటి ఒడ్డుకు, ఇప్పటికి లడ్డూకు తేడాను భక్తులు నేరుగానే చెబుతున్నారు. ఇలాంటి సమయంలో దేవుడి ప్రసాదాన్ని మలినం చేసిన వారిని ఖచ్చితంగా శిక్షించాలన్న ఓ గట్టి అభిప్రాయం భక్తుల్లో ఉంది.

# నకిలీ నోట్ల కలకలం



**టీ మీడియా, డిసెంబర్ 14,శ్రీకాకుళం:**శ్రీకాకుళం జిల్లాలో ఒకే రోజు నకిలీ నోట్లు చెలామణి చేసే రెండు ముఠాలు వేర్వేరుగా పట్టుబడటం, వారి వద్ద పెద్ద మొత్తంలో నకిలీ నోట్లు లభ్యం కావడం తీవ్ర కలకలాన్ని రేపింది. నకిలీ నోట్లు చలామణి చేస్తూ పట్టుబడిన వారి వివరాలను టెక్కలి డీఎస్పీ మూర్తి, సీఐ అవతారం మీడియాకు వివరించారు. ఆంధ్రా %-% ఒడిశా సరిహద్దు మెళియాపుట్టి మండలం సంతలక్ష్మీపురం గ్రామానికి చెందిన తమ్మిరెడ్డి రవి వద్ద సుమారు రూ.50వేల నకిలీ నోట్లను స్వాధీనం చేసుకున్నామని, అతను చెప్పిన వివరాలతో పలాస, మెళియాపుట్టి, వజ్రకొత్తూరు మండలాలకు చెందిన కుసిరెడ్డి దుర్వాసులు (శంకర్‌రెడ్డి), తమ్మిరెడ్డి ఢిల్లీరావు, దాసరి కుమారస్వామి, దాసరి రవికుమార్, దుమ్ము ధర్మారావులను అరెస్టు చేశామని డీఎస్పీ మూర్తి చెప్పారు. వారి నుంచి రూ.57.25 లక్షల నకిలీ నోట్లతో పాటు తయారీకి ఉపయోగించిన కలర్ ప్రింటర్, నాలుగు సెల్ ఫోన్లు, స్కూటీని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. కాగా, ఈ కేసులో 5వ నిందితుడుగా ఉన్న దాసరి రవికుమార్ కరజాడ వైసీపీ ఎంపీటీసీ సభ్యుడు కావడం ఆ ప్రాంతంలో హాట్ టాపిక్ అయ్యింది.

ద్విచక్రవాహనంపై నకిలీ నోట్లు తరలిస్తున్న ఇద్దరిని జి సిగడాం మండలం పెనసాం కూడలి వద్ద పట్టుకున్నట్లు సీఐ అవతారం తెలిపారు. ఎచ్చెర్ల మండలం కొత్తదిబ్బలపాలేనికి చెందిన గనగళ్ల రవి, లావేరుకు చెందిన రాజేశ్‌లు ఒడిశాలోని పర్లాఖెముండి, గుణుపురం ప్రాంతాల నుంచి నకిలీ నోట్లు తెచ్చి చెలామణి చేశారు. ఇబ్బందులు ఏమీ లేకపోవడంతో మరింత సంపాదించాలని నిర్ణయానికి వచ్చి, రాపాక ప్రభాకర్ అలియాస్ ప్రతాప్ రెడ్డి, కృష్ణమూర్తిలతో కలిసి వ్యాపారం చేశారు. రవి, రాజేశ్ ఇటీవల భద్రాచలం వెళ్లి నోట్ల తయారీకి వినియోగించే రసాయనాలను తెచ్చుకున్నారు. రూ.15 లక్షల నకిలీ నోట్లను విజయనగరం జిల్లా సాలూరు, ఒడిశాలోని వివిధ ప్రాంతాల్లో చెలామణి చేసేందుకు వెళ్తుండగా రవి, రాజేశ్ పోలీసులకు చిక్కారు. ప్రతాపరెడ్డి, కృష్ణమూర్తితో పాటు ఇతర నిందితులను అరెస్టు చేయాల్సి ఉందని సీఐ తెలిపారు.

# అల్లు అర్జున్‌ను పరామర్శించిన సీఎం చంద్రబాబు




**టీ మీడియా, డిసెంబర్ 14,అమరావతి:**ఉదయం నుంచి చాలా మంది సెలబ్రెటీలు అల్లు అర్జున్ ఇంటికి చేరుకుంటున్నారు. అల్లు అర్జున్ ను సినిమా స్టార్స్ అందరూ పరామర్శిస్తున్నారు. అల్లు అర్జున్ ను పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. సంధ్య థియేటర్ లో జరిగిన తొక్కిసలాటలో ఓ మహిళ మృతి చెందగా ఆమె కుమారుడు చావు బ్రతుకుల మధ్య హాస్పటల్ లో ఉన్నాడు. ఈ ఘటన పై కేసు నమోదు చేసిన పోలీసులు అల్లు అర్జున్ ను ఏ 11గా చేర్చారు. దాంతో అల్లు అర్జున్ ను నిన్న ( శుక్రవారం రోజున ) పోలీసులు అరెస్ట్ చేశారు. కోర్టులో హాజరుపరిచిన తర్వాత అల్లు అర్జున్ ను చంచల్ గూడ జైలుకు తరలించారు. హైకోర్టు అల్లు అర్జున్ కు బెయిల్ మంజూరు చేసినప్పటికీ ఒక్క రోజు అల్లు అర్జున్ జైల్లో ఉండాల్సి వచ్చింది.కాగా శనివారం ఉదయం అల్లు అర్జున్ ను విడుదల చేశారు. ముందుగా గీత ఆర్ట్స్ కు వెళ్లిన అల్లు అర్జున్ అక్కడి నుంచి ఇంటికి వెళ్ళాడు. ఇక ఉదయం నుంచి సినీ రాజకీయ నాయకులు అల్లు అర్జున్ ను పరామర్శించడానికి ఆయన నివాసానికి వెళ్తున్నారు.కాగా షఉటింగ్స్ లో బిజీగా ఉన్న హీరోలు అల్లు అర్జున్ తో ఫోన్ లో మాట్లాడుతున్నారు. ఇప్పటికే ఎన్టీఆర్ అల్లు అర్జున్ తో ఫోన్లో మాట్లాడారు. తాజాగా ప్రభాస్ కూడా అల్లు అర్జున్ కు ఫోన్ చేసి పరామర్శించారు. కాగా ఇప్పుడు అల్లు అర్జున్‌కు ఏపీ సీఎం చంద్రబాబు ఫోన్ చేశారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో అరెస్టై బెయిల్‌పై జైలు నుంచి విడుదలైన ఆయన్ను ఫోన్‌లో సీఎం పరామర్శించారు. నిన్న అల్లు అరవింద్‌కు కూడా ఫోన్ చేసిన చంద్రబాబు ధైర్యంగా ఉండాలని సూచించిన సంగతి తెలిసిందే.

# ఆధార్ ఫ్రీ అప్‌డేట్

## మరోసారి గడువు పెంపు

**టీ మీడియా, డిసెంబర్ 14,అమరావతి :**




ఆధార్ వివరాలను ఉచితంగా అప్‌డేట్ చేసుకునేందుకు కేంద్రం ఇచ్చిన గడువు నేటితో ముగియనున్న వేళ భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ గడువును మరోసారి పెంచుతున్నట్లు ఉడారు 'ఎక్స్' వేదికగా పోస్ట్ చేసింది. 2025 జూన్ 14వ తేదీ వరకు.. అంటే ఏకంగా ఆరు నెలలు గడువు పెంచింది. దీంతో ఆధార్ కార్డులో చిరునామా మార్పులు చేసుకోవాలనుకొనేవారు వెంటనే ఆన్‌లైన్‌లో ఉచితంగా అప్‌డేట్ చేసుకోవచ్చు. యూఐడీఏఐ నిబంధనల ప్రకారం %ొ% ప్రతి పదేళ్లకోసారి ఆధార్‌కు సంబంధించిన వివరాలను అప్‌డేట్ చేసుకోవాల్సి ఉంటుంది. దీనికోసం ఆయా రుజువు పత్రాలు సమర్పించాలి. ఉచిత సేవలు 'మై ఆధార్' పోర్టల్ ద్వారా మాత్రమే అందుబాటులో ఉంటాయి. పేరు, పుట్టిన తేదీ, చిరునామా వంటి మార్పులు చేర్పులు చేసుకోవచ్చు. ఉచితం గడువు ముగిశాక మునుపటిలాగే ఆధార్ కేంద్రాల్లో రూ.50 చెల్లించి అప్‌డేట్ చేసుకోవచ్చు.

# రైతులపై టియర్ గ్యాస్ ప్రయోగం

## 17 మందికి గాయాలు..

**టీ మీడియా, డిసెంబర్ 14,హర్యానా :**



తమ డిమాండ్ల పరిష్కారానికై రైతులు మరోసారి ఉద్యమబాట పట్టారు. శనివారం మధ్యాహ్నం శంభు సరిహద్దు నుండి రైతులు ఢిల్లీకి పాదయాత్ర చేపట్టారు. ఈ మార్చ్‌లో 101 మంది రైతులు పాల్గొన్నారు. రైతులు చేపట్టిన 'ఢిల్లీ ఛలో' మార్చ్‌ను హర్యానా పోలీసులు అడ్డుకున్నారు. వారిపై టియర్ గ్యాస్, జల ఫిరంగులను ప్రయోగించారు. ఈ ఘటనలో సుమారు 17 మంది రైతులకు గాయాలయ్యాయి. దీంతో రైతులు తమ పాదయాత్రను నిలిపివేశారు. మరోసారి చర్చించుకుని తదుపరి కార్యాచరణను ప్రకటిస్తామని రైతు నేత తేజ్వీర్ సింగ్ తెలిపారు.ఇక రైతుల ఢిల్లీ ఛలో మార్చ్‌ను అడ్డుకోవడం ఇది మూడోసారి. డిసెంబర్ 6 నుంచి ఢిల్లీ వైపుకు వెళ్లేందుకు రైతులు ప్రయత్నించగా.. ఇప్పటికే ఆ ప్రయత్నాలను రెండుసార్లు పోలీసులు అడ్డుకున్న విషయం తెలిసిందే. దీంతో పోలీసుల తీరుపై రైతులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## దేశ ఐక్యత మా ప్రాధాన్యత..

**(మొదటి పేజీ తరువాయి..)**

ప్రజలు సులభంగా ఆహార ధాన్యాలు పొందాలని నిర్ణయించుకున్నారని చెప్పారు. వీలైనంత ఎక్కువ మందికి రేషన్ అందించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. దీన్ని అందుబాటులోకి తీసుకురావడానికి, వన్ నేషన్-వన్ రేషన్ కార్డ్ ప్రారంభించినట్లు ప్రధాని మోదీ తెలిపారు. ప్రస్తుతం దేశం మొత్తం ఒకే దేశం-ఒకే రేషన్ కార్డు వ్యవస్థ అమలులో ఉంది. ఇంతకు ముందు ఇలాంటి వ్యవస్థ లేదని మోదీ తెలిపారు.రాజ్యాంగాన్ని రూపొందించిన వారే వారసత్వ సంపదను కాపాడుకున్నారన్నారు. రాజ్యాంగ నిర్మాతల భావాలకు అనుగుణంగా జీవించిన వారు అభినందనలకు అర్హులారాలని ప్రధాని మోదీ అన్నారు. మన రాజ్యాంగ నిర్మాతలకు భారతదేశపు వేల సంవత్సరాల సాంస్కృతిక వారసత్వం గురించి తెలుసు. అర్థం చేసుకున్నారు. రాజ్యాంగాన్ని రూపొందించే సమయంలో దీనిపై పూర్తి జాగ్రత్తలు తీసుకున్నారు. భారతదేశ చరిత్ర,ప్రజాస్వామ్యం చాలా గొప్పది, అందుకే దీనిని ప్రజాస్వామ్య మాత అని పిలుస్తారని మోదీ అన్నారు.నేటికి రాజ్యాంగం 75 ఏళ్లు పూర్తి చేసుకుంటున్నదని, అయితే మన దేశంలో 25 ఏళు,, 50 ఏళ్లు కూడా ముఖ్యమని, అయితే ఏం జరిగిందో గుర్తుంచుకోవాలన్నారు. మన దేశంలో ఎమర్జెన్సీ విధించారు. రాజ్యాంగాన్ని లాక్కున్నారు. రాజ్యాంగ ఏర్పాట్లు రద్దు చేశారు. పౌరుల హక్కులను దోచుకున్నారు. కాంగ్రెస్ నుదుటిపైన ఈ పాపం ఎప్పటికీ చెరిగిపోదని ప్రధాని మోదీ గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో న్యాయవ్యవస్థ రెక్కలు తెగిపోయాయని ప్రధాని మోదీ అన్నారు. ఇందిరాగాంధీ ప్రభుత్వం హయాంలో ముఖంపై రక్తం కారుతోంది, ఆపేవారు లేరు. అందువల్ల, ఇందిరా గాంధీ ఎన్నికను అనైతిక కారణాల వల్ల కోర్టు తిరస్కరించడంతో, ఆమె ఎంపీ పదవిని వదిలివేయవలసి వచ్చిందన్నారు. అప్పుడు ఆమె ఆగ్రహంతో దేశంలో ఎమర్జెన్సీని విధించారని మోదీ గుర్తు చేశారు. నెహ్రూ నుంచి మన్మోహన్ సింగ్ వరకు కాంగ్రెస్ ప్రధానులు రిజర్వేషన్లపై దాడి చేశారని అన్నారు.

## పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు కామన్ డైట్

**(మొదటి పేజీ తరువాయి..)**

తీసుకుంటేనే పిల్లల దేహ దారుఢ్యం, మేదస్సు ఎదుగుదల నమోదు అవుతుందని అన్నారు. . పెరుగుతున్న ద్రవ్యోల్బణానికి అనుగుణంగా డైట్ చార్జీలు పెరగకపోవడం వల్ల విద్యార్థులకు పౌష్టికాహారం అందించలేక ఉపాధ్యాయులు చాలా కష్టాలు పడ్డారని, వీటిని గమనించిన ప్రజా ప్రభుత్వం కమిటీ వేసి పెరిగిన ధరలకు అనుగుణంగా 15 రోజులలో నివేదిక తప్పించుకొని 40 శాతం డైట్ చార్జీలు పెంచామని తెలిపారు. పెంచినట్లు ఉప ముఖ్యమంత్రి తెలిపారు. , దీనివల్ల ప్రభుత్వానికి అదనపు భారం పడుతుందని, ఖజానాపై భారం పడిన పిల్లల భవిష్యత్తు కోసం భరిస్తున్నామని, వైద్యులతో సంప్రదించి పిల్లల ఆరోగ్యంగా ఎదిగేందుకు అవసరమైన పోషకాలు అందించేలా కామన్ డైట్ కార్యక్రమం అమలు చేస్తున్నామని అన్నారు.

ప్రతి పేదవాడికి సమీకృత గురుకులాల్లో అడ్మిషన్స్ దొరికే వరకు అవసరమైన పాఠశాలల నిర్మాణం చేస్తామని అన్నారు. బోనకల్ మండలం లక్ష్మీపురం వద్ద యంగ్ ఇండియా సమీకృత విద్యాలయ నిర్మాణానికి భూమి పూజ చేశామని, త్వరలో టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామని ఉప ముఖ్యమంత్రి అన్నారు. గురుకులాలకు వెంటనే బిల్లులు చెల్లించేలా చర్యలు చేపట్టామని, ఇకపై నాణ్యతతో కూడిన వస్తువులు మాత్రమే సరఫరా చేయాలని, ఎక్కడ నాణ్యత లోపించిన ఉపేక్షించకుండా కఠిన చర్యలు తీసుకుంటా మని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పాఠశాలలో పరిశుభ్రతకు ఎక్కడ లోటు లేకుండా అధ్యాపకులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఇంట్లో తల్లిదండ్రులు పిల్లలను ఎంత జాగ్రత్తగా చూసుకుంటారో, అధ్యాపకులు అంతే జాగ్రత్తగా చూసుకోవాలని, మన గురుకులాల్లో చదివే పిల్లల పట్ల మనం బాధ్యతతో ఉండాలని , ఉపాధ్యాయులు పిల్లలచే పూజింపబడాలని కోరుకుంటున్నట్లు ఉప ముఖ్యమంత్రి తెలిపారు.గురుకుల పాఠశాలలో 10వ తరగతి చదివే గిరిష్ తల్లి మాట్లాడుతూ, గతంలో తన కుమారుడు ఇక్కడ చదివేందుకు నిరాకరించాడని, డార్మెంటరీ, ఫుడ్ బాగా ఉండేవి కాదని, ఇక్కడి ప్రిన్సిపల్ తన పిల్లలుగా భావించి బాగా శ్రద్ధ వహించారని, ప్రస్తుత ప్రభుత్వ హయాంలో పిల్లలకు సౌకర్యాలు బాగా ఉన్నాయని తెలిపారు. గురుకులాల్లో పదవ తరగతి తర్వాత ఇంటర్ విద్య మాత్రమే ఉంటుందని, డిప్లొమా వంటి కోర్సులు కూడా ఉండేలా చూడాలని ఆమె ఉప ముఖ్యమంత్రిని కోరారు. అనంతరం విద్యార్థులతో, విద్యార్థుల తల్లిదండ్రులలో కలిసి ఉప ముఖ్యమంత్రి భోజనం చేసారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ నరసింహా రావు, ఆర్.సి.ఓ., ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం..

**(మొదటి పేజీ తరువాయి..)**

అంబేద్కర్, మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూల గొంతులు, ఆలోచనలే మనకు వినిపిస్తాయి. వారికి మన దేశంలోని పురాతన సంస్కృతీ సంప్రదాయాల నుండే ఆ ఆలోచనలు వచ్చాయి. మన రాజ్యాంగం గురించి మాట్లాడినప్పుడుకానీ, దాన్ని చదివినప్పుడు కానీ అది మన ఆధునిక భారత పత్రమని స్పష్టమవుతుంది' అని ఆయన అన్నారు.

రాజ్యాంగంపై చర్చ సందర్భంగా.. ప్రజలకు తాము అభరు ముద్ర గురించి చెబుతుంటే.. ప్రభుత్వం మాత్రం వారి బొటనవేళ్లను నరుకుతామంటోందని రాహుల్ వ్యాఖ్యానించారు. ఏకలవ్యుని బొటవేలు తీసుకున్న ద్రోణుడు%ొ% ఆయనను విలువిద్యకు దూరం చేసినట్లే.. ప్రభుత్వం ప్రజలను అభివృద్ధికి దూరం చేస్తోందనే ఉద్దేశంతో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. 'సైన్యంలోకి అగ్నివీర్ పథకాన్ని ప్రవేశపెట్టినప్పుడే మీరు దేశ యువత బొటన వేళ్లను నరికేశారు. ఏకంగా 70 పరీక్షా పేపర్ లీకేజీలు జరిగినప్పుడే మీరు దేశ యువత బొటన వేళ్లను తెగ్గొట్టారు. ఇప్పుడు కూడా రైతులు మద్దతు ధర కల్పించమని డిమాండ్ చేస్తుంటే.. మీరు మాత్రం అదానీ, అంబానీలకు లాభాలు కట్టబెడుతూ రైతుల బొటనవేళ్లను నరికేస్తున్నారు' అంటూ రాహుల్ కేంద్ర ప్రభుత్వంపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు.

'మేం ప్రజలకు అభరు ముద్ర గురించి చెబుతున్నాం. భయం వద్దు, ధైర్యంగా ఉండాలని అభయమిస్తున్నాం. మీరు మాత్రం వారి బొటన వేళ్లను నరికేస్తాం అంటున్నారు. అదే మీకూ, మాకు ఉన్న తేడా' అని రాహుల్ వ్యాఖ్యానించారు.



## పదివేల రూపాయలు ఆర్థిక సాయం

**టీ మీడియా, డిసెంబర్ 14, ఆత్మకూర్:**

వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం తిప్పడంపల్లి గ్రామానికి చెందిన మారమోని కృష్ణ గుడిసె షార్ట్ సర్క్యూట్ వల్ల మొత్తం దగ్ధమైపోయింది. తన ఇంట్లో ఉన్న నిత్యావసర సరుకులు అన్నీ కూడా కాలిపోయాయి. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న మక్తల్ నియోజకవర్గ బిజెపి నాయకులు కంబలాపురం రాము కుటుంబ సభ్యులను పరామర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిత్యవసరాలు నిమిత్తం పదివేల రూపాయల ఆర్థిక సహాయని కుటుంబ సభ్యులకు అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం కృష్ణ కుటుంబాన్ని ఆదుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.